# గుణపాఠం

★

వినోద్‌బాబు

(గతసంచిక తరువాయి)

*

"కల్యాణీ! మాటనిల్పుకున్నావు. నువ్విలా నాకోరిక నెరవేర్చడానికి వస్తావని నాకు నమ్మకముండేదికాదు. మీఅక్క ఏంచేస్తూంది? నువ్విలా రావడం చూడలేదుకదా!"......

"అబ్బా! కల్యాణీ!! నీలో Artistic beauty ఉంది సుమా"......

కొంతకాలం గడచింది.

"కల్యాణీ! నీకు చాల శ్రమ కలిగించేను. క్షమిస్తావా!" అని నవ్వుతూ అన్నారు.

ఎలా జవాబివ్వను?

"కల్యాణీ! కాదు- నాప్రేయసీ! ఇంత సిగ్గయితే ఎలా? ఇంకా సిగ్గే-" నవ్వుతున్నారు. నాకు అపరిమితమైన సిగ్గు కలిగింది కాని చీకట్లో నాసిగ్గును అతను తాకగలిగేరుగాని చూడలేకపోయేరు.

"కల్యాణీ! కాస్సేపు లైటు వెలిగించుకుని మాట్లాడుకుందామా?"

"ఆ" అన్నా జరగనున్న తమాషా చూద్దామన్న ఆశతో.

వెళ్ళి switch వేసేరు. గాని లైటు వెలగలే.

"చూసేవా- కార్పొరేషను fellows ఒంటిగంటైందని కరంటు స్టాప్‌చేసేసేరు," అంటూ వస్తూ త్రోవలోనున్న stool ని చీకట్లో తన్నేసేరు. దాని మీదనున్న వెండిగిన్నె క్రింద పడిపోయింది. అతను ముణుకుకి దెబ్బతగిలిందన్నదానికైనా లెక్కచేయక నాదగ్గరకొస్తున్నారు.

నేను నోట్లో చీరచెరగుంచుకుని— "అక్క ఈ చప్పుడుకులేస్తుందేమో—వెళ్లాను," అని అస్పష్టంగా అన్నాను మంచందిగుతూ.

నన్ను అందుకుని, "కల్యాణీ - వెళ్తావా? గాని ఈరాత్రి మన ఆనందాన్ని మరచిపోకు సుమా. వీలుంటే రోజూ ఇలాగే-" అంటూ నన్ను బిగియారకౌగలించుకున్నారు. ఊపిరిసలపకుండా చేసేసేరు. నేను మెల్లగా అతని జేబులోని రుమాలును తీసుకున్నాను.

"ప్రేమచిహ్నంగా నీదగ్గరుంచుకుంటావా- కాని —!"

అతను మళ్ళీ నన్ను పట్టుకుందుకు ప్రయత్నిస్తుంటే తప్పించుకుని బయటపడ్డాను.

నేను తిరిగి వచ్చేసరికి గోడనున్న గడియారం తంగున రెండు గంటలు కొట్టింది. గొళ్లెం తీసుకుని గదిలో ప్రవేశించేసరికి చెల్లినిద్ర clear గా వినవస్తూంది. నేనూ ఏమీ తెలియనిదానికిమల్లే శాంతంగా నిద్రించడానికి మంచంమీద వ్రాలేను.

తెల్లవారింది—

మా ఇంట్లో అప్పుడుగాని ఓ artist ప్రవేశించుంటే, ఇగన అతడికి వింత expressions తో కూడుకున్న faces బాగా దొరకుతాయి. physiognomist కి పండుగే అనుకుంటా.

నేను ఏమీ యరగనట్టు నటించడానికి ప్రయత్నించినా, నేననుకోకుండానే ఎవరూ కనిపెట్టని దాన్ని ఒక్కసారి కనిపెట్టేస్తే కల్గిన ఉద్రేకం సగర్వం నాముఖంలో స్పష్టంగా వెలువడుతూంది. అతని చూపులో ఏదో సంతృప్తి స్ఫురిస్తూంది. కల్యాణిని చూచినపుడల్లా ఒకసారి నావైపుచూచి, తిరిగి విజయంగా చెల్లికో చిరునవ్వు పారేసి తలని వంచేసేవారు. మా చెల్లెలిమాటా?—చూపులు అదరు

తున్నాయి. ఏదో అయోమయం గోచరిస్తోంది ఆ కంటిరెప్పల్లో. అతను కనుపించేపుడల్లా ఆశ్చర్యంగా ఏదో చెప్పబోయి, నన్ను చూచి చటుక్కున చూపును మరల్చుకొనేది—గాని ఆయన చూపుల్లోని తృప్తికి, ఆనందానికీ గల కారణం తెలుసుకోలేక చాల ఆశ్చర్యపడి,బాధపడుతున్నట్లు ఆమె ముఖంలో వెల్లడౌతోంది.

కాఫీ తయారైంది. గదిలో టేబిలుచుట్టూ మూడు కుర్చీలమర్చేను. అతనూ, చెల్లీ వచ్చి కూర్చున్నారు. ఆయన "కాఫీ ఏదీ?" అనగానే "ఇదుగో కలిపేసి పట్టుకొస్తున్నా," అనేసి గదినుండి ఈవలకువచ్చేసి వంటింట్లోనికిపోక అక్కడే తలుపువద్ద నుంచున్నా లోపల జరగనున్న సమాచారాన్ని కనిపెట్టడానికి.

నేను వెళ్ళిపోయేనన్న ధీమా చెల్లికి కలిగింది. తనలోనున్న ఆశ్చర్యాన్ని అణచుకోలేకపోయింది. ముఖం సీరియస్ గా మారింది—

"మామంచిపనైంది. ఎవరో నా తలుపుకు గొళ్ళెంవేసేసేరు. మీరైనా వచ్చి తియ్యలేకపోయారా తలుపు లాగీలాగీ చచ్చేను—" అంది.

అతను ఓసారి కొంటిగా నవ్వి

"కల్యాణీ! మళ్ళీ హాస్యం మొదలెట్టేవా. పగలల్లా ఇంత free గా నుంటావుగాని నిన్న ఎందుకొసిగ్గు. "ఊ! ఆ!!" తప్ప వేరు పలుకవు కదా. Bed room లోకొచ్చేసరికి ఈ చదువుకున్న వాళ్ళ సంగతింతేనా."

చెల్లి మిక్కిలి ఆశ్చర్యపడింది.

"వెళ్ళు బావా! నువ్వూ నీహాస్యాలునూను. రమ్మన్నావు. అలాగేనని పడుకుని 12 కి లేచి తలుపువద్దకొచ్చి తలుపు లాగుదునుకదా రాదాయె. లైటు వెలిగించబోయేను. లైటు వెలగలేదు. తలుపుతో చాలసేపు శ్రమపడ్డాను—లాభం లేకపోయింది. బావా అందుకే నేను రాలేకపోయినందుకు నాదితప్పులేదు— గాని నీలో ఎందుకంత తృప్తుంది బావా!"

"ఏమిటీ!!"

"ఏంబావా! అలా ఆశ్చర్యపడుతున్నావు" అంది తనూ ఆశ్చర్యపడుతూ.

"ఏమిటి కల్యాణీ! నువ్వు నిన్నరాత్రి చీకట్లో తడుముకుంటూ నాగదిలోకి రాలేదూ? నాతో రెండు గంటలవరకూ యుండలేదూ. కల్యాణీ! పరిహాసాలకేమిగాని నిజంచెప్పు."

"నాతోడు బావా! నేను రాలేదు. చెప్పేను కదూ నా గదితలుపు గొళ్ళెంపడుందని—మరి నే నెలారాగలను. నే నేంహాస్యమాడడంలేదు-వాస్తవం."

ఇద్దరి ముఖాలు ఆశ్చర్యముద్రితమయేయి. ఇద్దరూ ఏదో దీర్ఘంగా ఆలోచించేరు.

"అయితే కల్యాణీ! నువ్వు నాదగ్గర్నుంచి సిల్కు చేరుమాలు తీసుకోలేదూ."

"నేనురాలేదంటే—ఏమిటిదంతా. బావా! నిన్న ఈవిషయమంతా కలగనిఉంటావు. తెలివి తెచ్చుకో."

"లేదు కల్యాణీ! నువ్వే అలా కలగనుంటావు నాదగ్గర్నుంచి వెడలినపిదప, నిజం పొరబడకు.!"

"నువ్వే పొరబడ్డావు."

"లేదు. నువ్వే అలా పొరబడుంటావు కల్యాణీ!"

ఇద్దరూ ఆగిపోయి ఏదో మరల దీర్ఘంగా ఆలోచించడం మొదలెట్టేరు. వారిలో ఏదో అనుమానం స్ఫురిస్తోంది.

"అయితే కల్యాణీ! నిన్నరాత్రి మీ అక్క నీ గదిలోనే ఉందా,"

"మొదట నాగదిలోనే పడుకునుంది. నేను తలుపు రాకపోడం గమనించి చీకట్లో తడుముకుంటూ అక్క మంచంవద్దకు వెళ్ళునుకదా—అక్క

అక్కడలేదు. వెంటనే టేబిలుమీదనున్న టేటరీ లైటు తీసివేసేను. గదిలో అక్కడయ్యలేదు. ఏదో mystery ఉండకపోదని అనుమానించి చేయునదేమీ లేక పడుకున్నా. మరి నన్నేమి చేయమంటావు. కొంపతీసి అక్కయ్యకాని నీదగ్గర కొచ్చిందేమిటి ఆచీకట్లో."

అట్లానే అయ్యుండాలి. మెల్లిగా చీకట్లో ఎవరో వచ్చేరు. నువ్వేఅనుకుని మెల్లిగా "కల్యాణీ" అన్నా. "ఆ" అని మాత్రమే జవాబిచ్చింది. ఎంత మాట్లాడినా "ఊ" "ఆ"! తప్ప వేరు పలకలేదు. ఇదంతా నువ్వు అటువంటి సమయమందు పొందు తున్న తొలిసిగ్గ సేసుకొని ఊరుకున్నాను. లైటు వేయబోయేను. లైటు వెలగలేదు, చీకట్లో తడుము కుంటూ వస్తుంటే కాలుకు stool తగిలి చప్పుడైంది. 'వెళ్తానంటూ, నాజేబులోని రుమాలును తీసుకొని వెళ్ళిపోయింది, నువ్వు రాలేదంటున్నావు. అయితే మరెవరైయుండాలి. తప్పక మీ అక్క—ఎంత తమాషాచేసింది."

"నేనూ అదే అనుమానిస్తున్నాను బావా!"

ఇంతలో నేను ఒంట్లోనున్న రుమాలును పైకితీసి గదిలోకి ప్రవేశించేను.

"ఏమండీ ఇదుగో మీ రుమాలు. నిన్నరాత్రి నా Artistic beauty కి మీరు దాసోహంచేసి. చేసిన present కదండీ. మళ్ళీ తీసుకుంటారా-ఏమిటి?" అని కొంటెగా నవ్వుతూ అన్నా.

ఇరువురి ముఖాల్లో కత్తివేటుకు నెత్తురు చుక్కైనా లేకుండాపోయింది, నాలో ఇన్నాళ్ళూ



మాటుమణగుండిన ఉద్రేకమంతా ఒక్కసారిగా ఉబికింది.

“ఏమలా తెల్లమొగాలేస్తారు. పెద్దమనుష్యులు ప్రవర్తించవలసిన విధానమేనా యిది. ఏమండీ మీకైనా బుద్ధిలేదూ. తండ్రి అనిపించుకుని కూడ ఇంకా ఏమిటీ చిలిపిచేష్టలు. ఇందుకేనా మా చెల్లి అందాన్ని అంతగా రోజూ పొగడుతుండేవారు. మా చెల్లి అందాన్కి, ఆకర్షణకు మీరు అంతగా దోహదంచేస్తే దాన్నే పెండ్లాడండి. మీరిద్దరూ కలసి హాయిగానుందురుగాని. నాతోవ నేను చూచుకుంటాను. చదువుకున్నవాళ్లో- పెద్దమేష్టరు పనిచేస్తున్నారు- పైగా కవిత్వం చేస్తారు. ఎందుకివన్నీ, ఆపాటిమరదల్ని తట్టుకోలేరూ? దానికి రేపొద్దున్న పెళ్ళవాలా- పెద్దమనుష్యులనుకుని మా వాళ్ళు మీఇంటికంపుతే ఇలాగేనా ప్రవర్తించడం. ఏమే చెల్లీ! ఎప్పుడూలేంది నీకిప్పుడేమిటిలాంటి పాడుబుద్ధి పుట్టుకొచ్చిందీ. మీబావను అంతగా ప్రేమిస్తే ఆయన్నే పెండ్లాడరాదూ. ఇద్దరూ హాయిగా కాపురంచేద్దురుగాని. నీ చదువుకు ప్రతీఫలం ఇలాంటిప్రవర్తనా. నీఅక్కను ఏడిపించి నువ్వు ఆనందిద్దామనుకున్నావా? చెప్పెయ్యండి. ఇద్దరూ పెండ్లాడండి. నేనూ నాచిట్టీ ఇంట్లోంచి పోయి వీధివీధీ ముష్టెత్తుకుంటాము.”

మరివస్తున్న దుఃఖం ఆపుకోలేకపోయేను. నేల చతికిలపడి ఆడుకుంటున్న చిట్టిని దగ్గరగా తీసుకుని ఏడవనారంభించేను. ఆసహాయంలో ఎందుకు ఏడుపొచ్చిందో—ఎందుకంతగా ఏడ్చేనో నాకే అర్థంకావటంలేదు.

ఇరువురూ ప్రతిమలుకుమల్లే అలా నాకు గ్రుడ్లు వప్పచెప్పుండి పోయేరు.

ఓ, పదినిముషాలు గడచేయి. నాదుఃఖం sudden గా శమించింది. కన్నీళ్ళతో క్షమించమంటూ నాకాళ్ళమీద పడింది-ఏడ్చింది; ఈ విషయాన్ని మామువ్వరకు తప్పింకెవ్వరికిన్ని తెలియజేయొద్దని బ్రతిమాలుకుంది చెల్లి కల్యాణి. ఆ క్షణంలో నాకు నాచెల్లిపై అపరిమితమైన జాలి పుట్టుకొచ్చింది. ఈతప్పంతా ఆయనదే కాని తనది కాదని నాకు ఏమాత్రం తనపై కోపంగాని, ఈర్ష్యగాని లేదని ఊరటపర్చేను.

ఎంతఉండమని నేను బ్రతిమాలినా వినక ఆమరునాడే బరంపురంకు ప్రయాణంకట్టింది.

ఆమరునాడు ప్రొద్దున్న పదిగంటల సమయమౌతుంది. సామానుని గుమ్మంవద్ద నిలబడున్న బండిలో పెట్టించేసి ముఖంలో మామూలు లక్షణాలు ప్రకాశింపజేస్తూ “అక్కయ్యా! బావా! వెళ్తొస్తాను. వెళ్ళగానే ఉత్తరం వ్రాస్తా.” అంటూ వెళ్ళి బండెక్కింది.

బండి కదిలేవేళకు, కండ్లలో ఏదో వింత కాంతిని వెలిగింపజేస్తూ “బావా! అక్క హాయిగానుంటేనే నా శ్రేయస్సును కోరినవారౌతారు—” మిగతా మాటలు అస్పష్టమయేయి. బండి మలుపు తిరిగిపోయింది—మరుగుపడలేదు.

మేమున్న ఇల్లు వీధికొసకు దూరంగా ఏకంగానున్న ఓ చిన్నమేడ కనుక ఇరుగుపొరుగు వింటారన్న భయంలేదు.

బండీ మరగుపించకున్నా ద్వారంవద్ద నుండి మేమిరువురం బండీ వెళ్ళిన దిక్కనే అలా చూస్తున్నాం. అంతవరకు మేమిరువురం ఏమీ మాట్లాడలేదు. అతను చివాలున నాభుజాలు పట్టుకొని లోపలకు తెచ్చేరు నన్ను. ఒక్కసారిగా నాముఖంలోకి చూస్తూ, “సరసూ... నేను అపరాధం...దుఃఖపూరితమై అన్నారు. ఇక ఏడిపిస్తే బావుండదని ఎప్పుడూ యిలాంటిపని తగదనిచెప్పి సంతోషంగా కాలంగడుపుతున్నాను. ఆయన చేసినతప్పుకు మంచి గుణపాఠం నేర్పాను.